

## ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ని కలిసి పుంగనూరు సమస్యలను వివరించిన చల్లా బాబు సోదరి వీణ మరియు చౌడేపల్లి టిడిపి నాయకుడు లక్ష్మణ రాజు

పుంగనూరు, శాసనసభ న్యూస్ : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం రాష్ట్ర రాజధాని అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి చల్లా రామచంద్రారెడ్డి సోదరి వీణమ్మ మరియు చౌడేపల్లి మండలం తెలుగుదేశం పార్టీ నాయకుడు లక్ష్మణ రాజు మర్యాదపూర్వకంగా కలిశామని లక్ష్మణ్ రాజు మీడియాకు తెలియజేశారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో పుంగనూరు నియోజకవర్గ సమస్యల గురించి మరియు అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో చర్చించడం జరిగిందన్నారు ఆయన సానుకూలంగా స్పందించారని పుంగనూరు అభివృద్ధికి ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ సమస్యలు అభివృద్ధి పట్ల ఆయన ద్వారా పరిష్కారం జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారన్నారు పుంగునూరు సమస్యల పట్ల ముఖ్యమంత్రి స్పందించిన తీరు హర్షినియమన్నారు.

## నాగలాపురం మండలం తహసిల్దారుగా ఎం.హనుమాన్ నాయక్ బాధ్యతలు స్వీకరణ



నాగలాపురం, శాసనసభ న్యూస్ : నాగలాపురం మండల నూతన తహసిల్దారు గా బుదవారం ఎం.హనుమాన్ నాయక్ బాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయన ఘన స్వాగతం పలికి శాలువ కప్పి పుష్పగుచ్చం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రెవిన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. వీఆర్వో నాగభూషణం, మహేష్, చంద్ర శేఖర్, సుధా, రెవిన్యూ సిబ్బందులు పాల్గొన్నారు.

## డెంగ్యూ జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రభావతి



చిత్తూరు శాసనసభ న్యూస్ : డెంగ్యూ జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిడాక్టర్ ప్రభావతి అన్నారు. చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో బుధవారం మీడియాతో మాట్లాడుతూ వాతావరణం మారిన నేపథ్యంలో ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని ఇందుకోసం ప్రజలు పారిశుద్ధ్యం పాటించాలని తెలిపారు. జిల్లావ్యాప్తంగా150 డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయని ఆమె తెలిపారు. ప్రజలు కచ్చితంగా దోమలు కుట్టకుండా ఉండేందుకు దోమతెరలు వాడాలన్నారు. కనీస జాగ్రత్తలు పాటించి సీజన్ వ్యాధులు నయం చేసుకోవాలన్నారు. ప్లాస్టిక్ డబ్బాలు కొబ్బరి చెప్పులు పరిసరాలకు దూరంగా ఉంచాలని ప్రజలు పారిశుధ్యం పాటించడం వల్ల సగానికి పైగా వ్యాధులు నయం చేసుకోవచ్చని ఆమె తెలిపారు.

## మామిడి లో కోతనంతరం చేపట్టవలసిన యజమాన్యం పద్ధతులపై రైతులకు శిక్షణ కార్యక్రమం






వెదురు, శాసనసభ న్యూస్ : కుప్పం మండలం బోమ్మాయి పల్లి గ్రామం నందు మామిడి కోతలు అనంతరం చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులపై రైతులకు చిత్తూరు ఉద్యాన శాఖ వారు రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఉద్యానశాఖ అధికారి మధుసూదన్ రెడ్డి గారు మాట్లాడుతూ కాయలు కోసిన వెంటనే కొమ్మలు కత్తిరింపులు చేపట్టాలని తెలిపారు. కొమ్మలు కత్తిరింపుల ఆవశ్యకతను దాని వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఏ విధంగా కొమ్మలు కత్తిరింపులు చేయాలి, ఎరువులు వేయాలి, దున్నకాలు చేపట్టాలి అనే అంశాలు రైతులకు తెలియజేశారు. రైతులు కొమ్మలు కత్తిరింపులు చేసిన వెంటనే ఎరువులు వేసి నీటి తడులను ఇవ్వాలి. పచ్చరొట్టే పైరు వేసి అది పూత వచ్చిన సమయంలో దున్నడం వలన సూక్ష్మ పోషకాలు చెట్టుకు అంది పూత బాగా వచ్చి, పిందె బాగా పట్టే ఆస్కారం వుంటుంది. దీని వలన కలుపును కూడా తగ్గుతుంది. మామిడి చెట్లకు నీళ్లు కట్టే రైతులు చెట్లు మొదల్లో కాక మూడు అడుగుల దూరం వదిలి ఎరువులు వేసి నీటిని పెట్టాలన్నారు .. అక్టోబర్ 15 వ తేదీ పైన దున్నకాలు, , నీరు తడులు ఆపేయాలి. మరి డిసెంబర్ 15 తర్వాత ఒక తడి ఇవ్వాలి. మామిడి చెట్లకు అధికంగా రసాయని మందులు కొట్టడం వలన రైతులకే నష్టమని పంటలు సరిగా రావని తెలిపారు. తగిన మోతాదులో ఎరువులు వేయడం వల్ల పూత బాగా వచ్చి దిగుబడి వస్తాయని తెలిపారు. రైతులకు మామిడి కొమ్మలు ఎలా కత్తిరించాలనేది ప్రాక్టికల్ గా మామిడి తోపులో చేసి చూపించారు. డ్రిప్ ఇరిగేషన్ గురించి మాట్లాడుతూ 5 ఏకారాలలోపు వారికి డ్రిప్ మీద 90 శాతం, స్ప్రింక్లర్లకూ 55 శాతం, 5-10 ఏకరాలలోపు రైతులకు డ్రిప్ మీద 70 శాతం,స్ప్రింక్లర్లకూ 45 శాతం రాయితీ లో ఇస్తున్నారు. కొత్తగా డ్రిప్ కావాలి అనే రైతులు వారి దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రాల సిబ్బంది దగ్గర వారి పేర్లను తప్పని సరిగా నమోదు చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన అధికారి వింధ్య, వ్యవసాయ అధికారి వనిత, రైతు సేవా కేంద్రాల అధికారులు,మండల మామిడి రైతులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింగిల్ విండో అధ్యక్షులు లోకనాథరెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు లోక నాధా రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ధనుంజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయల పట్టాభిషేకం మహోత్సవం




సదుం, శాసనసభ న్యూస్ :సదం బస్టాండులో బుధవారం శ్రీకృష్ణదేవరాయల 1515వ పట్టాభిషేకం మహోత్సవం రాయల్ పీపుల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాయలవారి చిత్రపటానికి బలిజ కులస్తులు పాలాభిషేకం చేశారు. శ్రీకృష్ణదేవరాయల చిత్రపటాన్ని గ్రామంలో ఊరేగించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాయలు చేసిన అభివృద్ధిని కొనియాడారు. చంద్రగిరి పెనుగొండలో రాజధానిగా చేసుకుని విజయనగర సామ్రాజ్యాన్ని అప్రతిహతంగా పరిపాలించాలని చెప్పారు .ఒకరికొకరు తోడ్పాటున అందించుకొని అభివృద్ధి యొక్క రావాలని కోరారు కార్యక్రమంలో గట్టు రమేష్ ఆకుల శ్రీనివాసులు దామోదర రామయ్య మెస్ గణేష్ విఆర్ఓ పురుషోత్తం ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం యుగంధర్, బూరగామంద , గొడ్లవారి పల్లె,బలిజ పల్లె ,గ్రామాల బలిజ కులస్తుల తో పాటు వెంకటరత్నం ,జగదీష్ ,వెంకట్ కుమార్ ,శ్రీకాంత్ ,సాయి, పవన్‌లు పాల్గొన్నారు.

## రాయితీ పై డ్రిప్, స్ప్రింకర్లు

సదుం, శాసనసభ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ సూక్ష్మ సాగు నీటి పథకం ద్వారా ఉద్యాన శాఖా ద్వారా రాయితీ పై డ్రిప్, స్ప్రింకర్లు పరికరాలు పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ తెలిపారు. బుదవారం ఆయన మాట్లాడుతూ కావలిసిన రైతులు ఆయా గ్రామ సచివాలయ పరిధిలోని రైతు భరోసా కేంద్రాలలో బయోమెట్రిక్ పద్ధతి ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతులకు బిందు సేద్యం,తుంపర్ల సేద్యం మాత్రమే ప్రస్తుతం ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలని అన్నారు. 5 ఎకరాలు లోపు వున్న చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం తోను, 5 నుండీ 10 ఎకరాలు లోపు 70 శాతం సబ్సిడీ తో ప్రభుత్వం నుండీ పరికరాల ను పొందవచ్చునని ఆయన తెలిపారు. కేవలం స్ప్రింకర్లు మాత్రమే కావలసిన వారు చిన్న, సన్న కారు రైతులకు 55 శాతం,5 నుండీ 10 ఎకరాల రైతులకు 45 శాతం సబ్సిడీ తో పొందవచ్చునని తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి రైతులు తమ ఆధార్ కార్డు,తహసీల్దార్ చే ధ్రువీకరించిన యాజమాన్యపు పత్రం లేదా 1బి రికార్డు తో రైతు భరోసా కేంద్రం లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు.



## జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొన్న బిజెపి మహిళా మోర్చా నిషిద రాజు

నగరి, శాసనసభ న్యూస్ :నగరి మున్సిపాలిటీ టవర్ క్లాక్ నందు జాతీయ చేనేత దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని బిజెపి మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు నిషిధ రాజు ఆధ్వర్యంలో అందరూ చేనేత వస్త్రాలు భారతీయ సాంప్రదాయం కలలకు ప్రతిబింబాలు వస్త్రాలను ప్రోత్సహించాలని పిలుపునిస్తూ నగరి మండలంలో వస్త్రాలు దుకాణం ఏర్పాటు చేయడం జరిగినది మరియు విజయపురం వివిధ మండలాలు కూడా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా చేనేత సేల్ నెంబర్ మనీ వనన్,జిల్లా ఓబీసీ కార్యదర్శి శంకర్,నగరి మండలం మాజీ అధ్యక్షుడు పొన్నప్పన్,టిడిపి నగరి మండల అధ్యక్షుడు రమేష్, నగరి మండల బిజెపి ప్రధాన కార్యదర్శి సౌందర్ పాండి, పుత్తూరు మండలం ఉపాధ్యక్షుడు మధు,ప్రధాన కార్యదర్శి గణేష్,అధ్యక్షుడు రాము నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## యాదమరి మండలంలో ఉపాధి హామీ పనులను పరిశీలించిన డ్వామా పీడీ




పూతలపట్టు,శాసనసభ న్యూస్:పూతలపట్టు నియోజకవర్గంయాదమరి మండలం జంగాలపల్లి గ్రామపంచాయతీ లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను బుధవారం డ్వామా పీడీ ఎన్.రాజశేఖర్ పరిశీలించారు జంగాలపల్లి గ్రామపంచాయతీలో జరుగుతున్నటువంటి క్యాటిల్ పాండు తనిఖీ చేసి అక్కడ ఉన్నటువంటి కూలీలతో చర్చించడం జరిగినది. అదేవిధంగా మాధవరం గ్రామపంచాయతీ నందు ఫిష్ పాండ్ పనిని తనిఖీ చేయడం జరిగింది. మండలంలోని అన్ని పంచాయతీల్లో ఉన్నటువంటి ప్రతి గ్రామంలో కూడా కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని మండలంలో అమృత్ సరోవర్ మినీ అమృత్ సరోవర్ పనులు,రైతుల పొలాల్లో ఫారం పాండు, రోడ్డు ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్స్ ప్రభుత్వ ఆఫీసు ఆవరణముల స్కూలు కాలేజీ ఆవరణములో మొక్కలు నాటించాలని,చిన్న సన్నకారు రైతులకు పండ్ల తోటల పెంపకం,పూల సాగులో రోజా మల్లెపూల సాగు పనులు గుర్తించి రైతులకు పనులు కల్పించాలని,మండలంలో పనులను వేగవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ పి డి సుబ్రహ్మణ్యం,అదనపు ప్రోగ్రాం అధికారి బాల సాంకేతిక సహాయకులు మధు,దేవరాజు నాయుడు,స్థానిక క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు

## చెత్తనుండిసంపదతయారు కేంద్రాలను ఉపయోగించండి

- నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ శ్రీదేవి



పూతలపట్టు, శాసనసభ న్యూస్ :ప్రతి పంచాయతీలో చెత్త నుండి సంపద తయారు కేంద్రాలను అక్టోబర్ రెండవ తేదీ కల్లా ఉపయోగించుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు పూతలపట్టు నియోజకవర్గం స్పెషలాఫీసర్ శ్రీదేవి తెలిపారు. బుధవారం పూతలపట్టు ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్డబ్ల్యూ పిసి కేంద్రాలను వాడకుండా ఉన్నారని ప్రస్తుతం వాటిలోని గ్రామాలు నుండి వెళ్లే చెత్తను వేయాలని ఈ కేంద్రాలను మరల గాంధీ జయంతి సందర్భంగా పునః ప్రారంభించుకోవాలని ఆమె తెలిపారు. అలాగే ప్రతి పంచాయతీలను ప్రజలకు మౌలిక వసతులు ఉండేవిధంగా చూసుకోవాలన్నారు ప్రస్తుత వాతావరణం దృష్ట్యా సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసన్నకుమారి కార్యదర్శులు పాల్గొన్నారు